



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
సెప్టెంబరు 18, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-




# గిరిజనులకు 10% కోటా

## వారంలోగా జీవో విడుదల

ఆమోదిస్తారా? ఉరితాడు చేసుకుంటారా?.. మోదీనే తేల్చుకోవాలి

రిజర్వేషన్లు 50% మించొద్దనేమీ లేదు.. తమిళనాడులో 60% పైనే

దళిత బంధులా త్వరలో గిరిజన బంధు.. బాలికలకు గురుకులాలు

కేంద్రానిది చిల్లర రాజకీయం.. మోదీ ఎవరికీ మేలు చేయలేదు

మతపిచ్చితో ఆగం.. బీజేపీ విద్వేష రాజకీయాలను బద్దలు కొడదాం

వజ్రోత్సవ, ఆదివాసీ ఆత్మీయ సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

"రాష్ట్రంలోని గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు వారంలోగా జీవో విడుదల చేస్తాం. దాన్ని ఆమోదించి గౌరవాన్ని కాపాడుకుంటరా? లేకపోతేఉరితాడుగా మార్చుకుంటరా? ప్రధాని మోదీనే తేల్చుకోవాలె. గిరిజన రిజర్వేషన్లపై కేంద్రాన్ని అడిగి అడిగి విసిగిపోయాం. కేంద్రం చేయకపోతే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లను రాష్ట్రమే అమలు చేసుకుంటుంది" అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. పోడు భూములను పంచిన తర్వాత.. భూమి, భుక్తి లేని గిరిజన, ఆదివాసీలకరిజర్వేషన్ అమలు చేస్తే వచ్చిన ఇబ్బంది ఏంటి? అని మోదీ, అమిత్‌షాను ప్రశ్నించారు. శనివారం ప్రధాని మోదీ పుట్టిన రోజును జరుపుకుంటున్నారని, ఈ సందర్భంగానైనా గిరిజన రిజర్వేషన్ అమలు చేయాలని వేడుకుంటున్నామని అన్నారు. తక్షణమే తాము పంపిన తీర్మానాన్ని ఆమోదించి, రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవోను జారీ చేస్తుందని అన్నారు. కేంద్రంలోని పెద్దలు చిల్లర, మల్లర రాజకీయాలు చేయడం తప్ప, గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి రాజ్యాంగం అడ్డుకాబోదని, రిజర్వేషన్లు 50 శాతానికి మించవద్దన్న నిబంధన ఎక్కడా లేదని పేర్కొన్నారు. తమిళనాడులో 60శాతానికి మించి రిజర్వేషన్లు అమలవుతున్న విషయాన్ని కేసీఆర్ గుర్తు చేశారు. ఈ సభ ద్వారానే మరో తీర్మానం పంపుతామని, మోదీకి గిరిజనులపై నిజంగా ప్రేమ ఉంటే వెంటనే రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### త్వరలోనే గిరిజన బంధు

సంపదను పెంచడం, పేదలకు పంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం కేసీఆర్ తెలిపారు. రాష్ట్రంలో పోడు భూముల పంపిణీకి ఇప్పటికే ఒక కమిటీ వేశామని వెల్లడించారు. ఆ కమిటీ నివేదిక మేరకు పోడు భూములను పంచుతామని స్పష్టం చేశారు. ఆ తర్వాత భూమి, భుక్తి లేని గిరిజన బిడ్డలకు దళితబంధు తరహాలో గిరిజనబంధు అమలు చేస్తామని, రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాస్తామని ప్రకటించారు. ఆదివాసీ, బంజారా భవన్‌లు.. వారి సమస్యల పరిష్కారానికి వేదికలుగా ఉపయోగపడాలని సీఎం ఆకాంక్షించారు. గురుకులాల్లో చదువుకున్న 200 మంది గిరిజన విద్యార్థులు డాక్టర్లయ్యారని గుర్తు చేసిన కేసీఆర్.. గిరిజన బిడ్డల చదువు కోసం ఎంత ఖర్చు పెట్టేందుకైనా వెనుకాడమన్నారు. ఈ ఏడాది గురుకులాల సంఖ్యను పెంచుతామని, గిరిజన బాలికల కోసం గురుకులాలు ఏర్పాటు చేసే యోచన చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, దేశవ్యాప్తంగా బంజారాలకు సమాన రిజర్వేషన్లు ఉండాలని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. టీఆర్ఎస్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాక.. దీనిపై ఏకీకృత విధానం కోసం పోరాడుతుందని తెలిపారు.




# పటేల్‌కు దండ వేసే నైతిక హక్కు బీజేపీకి లేదు

హైదరాబాద్‌లో మతకల్లోలాలు సృష్టించి..

గుజరాత్‌కు పెట్టుబడుల తరలింపునకు కుట్ర

జునాగఢ్‌లో విమోచన ఉత్సవాలు చేయట్లేదేమీ?

తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవంలో రేవంత్

హైదరాబాద్ : స్వాతంత్ర్యానంతరం అప్పటి ప్రధాని నెహ్రూ ఆదేశాల మేరకు సైనిక చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేసిన హోం మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కాంగ్రెస్ వాడని, ఆయనకు దండ వేసే నైతిక హక్కు బీజేపీకి లేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. అసలు ఆర్ఎసఎసపై నిషేధం విధించింది కూడా పటేలేనని గుర్తు చేశారు. పటేల్ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా పని చేశారని, గాంధీభవన్‌కూ పునాదులు వేసింది ఆయనేనని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటం నాటికి బీజేపీగానీ, జనసంఘ్ కానీ పుట్టనే లేదన్నారు. టీపీసీసీ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో శనివారం సెప్టెంబరు 17ను తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం, అందె శ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గేయాలాపన జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. నాడు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో భూస్వాములకు వ్యతిరేకంగా కాంగ్రెస్, కమ్యూనిస్టులు పోరాటం చేశారన్నారు.

# చాకలి ఐలమ్మ జీవితాన్ని విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చాలి

**చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు బహుజన చైతన్యానికి నిదర్శనం**

**బీసీ రాజ్యాధికార సాధన సమితి కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్**



చాకలి ఐలమ్మ జీవితాన్ని విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చాలని బిసి రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో బహుజన వీరుల ఎంతో కీలక పాత్ర పోషించారని, కానీ బహుజనుల త్యాగాలను కించపరిచే విధంగా ఇటీవల కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న వాదనను బడుగులంతా ఐక్యంగా తిప్పి కొట్టాలని కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న చాకలి ఐలమ్మ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, జెడ్పిటిసీ వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ సికిల మెట్ల శ్రీహరి, సింగల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బిజెపి నాయకుడు ఉప్పల లింగస్వామిలతో కలిసి బద్దుల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్దుల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ...సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ధీరత్వానికి ప్రతీక అని, ఆమెను ఆదర్శంగా తీసుకొని భోజనులంతా ముందడుగు వేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షుడు ఉప్పల వెంకటేష్ రజక, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, ఉప్పల శ్రీనివాసులు,ఉప్పల ఆంజనేయులు, రాచకొండ గిరి, ఉప్పల ఉదయ్, భూపేష్ తదితరులు పాల్గొన్నారు



# బండీ.. సెప్టెంబర్ 17 చరిత్ర తెలుసా?

## రాజకీయాల కోసం వక్రీకరిస్తారా?

## సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

మధిర : కొంతమంది తమ అవసరాల నిమిత్తం చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను నమ్మించజూస్తున్నారని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. సెప్టెంబర్ 17 ఆవశ్యకతను, ఆ నాటి చరిత్ర పోరాటాల గురించి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలుసుకోవాలన్నారు. శనివారం ఖమ్మం జిల్లాలోని మధిరలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17ను స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవాలని సూచించారు. ఆ నాడు సాయుధ పోరాటం, తెలంగాణ రైతాంగ పోరాటం, భూమి కోసం, భుక్తి కోసం.. రైతులు, సామాన్య ప్రజలు భూస్వాములపై పోరాటం చేశారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆ నాటి స్టేట్ సెక్రటరీగా జమలాపురం కేశవరావు ప్రధాన పాత్ర పోషించిన విషయాన్ని గుర్తుచేశారు. నాటి చరిత్ర నేటి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతో ఉన్నదన్నారు. అంతేగానీ 17న విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం సరికాదని, ఈ విషయంలో బండి సంజయ్ వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు, జాతీయ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో పోరాటాలు జరిగాయని తెలిపారు. హైదరాబాద్ స్టేట్ భారత దేశంలో విలీనమైన సందర్భంగా హైదరాబాద్ ప్రజలకు సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చిందని, అందుకే సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంత ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవాలన్నారు. అవసరమైతే గత చరిత్రపై తెలంగాణ పోరాటాలపై అవసరమైతే శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తానని భట్టి పేర్కొన్నారు.

# తేజస్వి బెయిల్ రద్దుచేయండి

## ఐఆర్‌సీటీసీ కుంభకోణంలో సుప్రీంకు సీబీఐ వినతి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17: ఇండియన్ రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) స్కామ్ కేసులో బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వీయాదవ్‌కు మంజూరైన బెయిల్‌ను రద్దుచేయాలని కోరుతూ శనివారం సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో అత్యున్నత ధర్మాసనం తేజస్వీయదవ్‌కు నోటీసు జారీచేసింది. ఈ నెల 28లోగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశించింది. ఐఆర్‌సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టు మంజూరు చేయడంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై తేజస్వీకి గతంలో సీబీఐ సమన్లు జారీచేసింది. ఈ కేసులో తేజస్వీకి 2018 అక్టోబర్‌లో బెయిల్ మంజూరైంది.


# ఆహ్వానం

వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లుగా పని చేయడానికి ఆసక్తి ఉండి

ఔత్సాహికులైన యువకులకు వార్త మిర్రర్

తెలుగు డిజిటల్ దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.

మండలాల వారీగా, నియోజకవర్గ కేంద్రాల వారీగా

రిపోర్టర్లుగా పని చేయడానికి ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జ్

9199492224 50



## తన తండ్రి జ్ఞాపకార్థం బంగారు తల్లి కానుక అందజేత

దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్: తన తండ్రి జ్ఞాపకార్థ పేదింటి బిడ్డలకు 2116/- రూపాయలు కానుకగా అందజేస్తున్న గ్రామ సర్పంచ్ కావటి ఆంజనేయులు. దేవరకొండ మండలం మడమడక గ్రామపంచాయతీ పరిధిలో శాఖవెల్లి గ్రామంలో జన్మించిన ఆడబిడ్డలకు మేడమోని జ్యోతి పరమేష్ దంపతులకు జన్మించిన ఆడబిడ్డకు 2116 /- రూపాయలు దానితోపాటు ఒక చీరను కూడా కానుకగా అందజేశారు. నూతనంగా వధూవరులు సవిత నాగరాజు లకు కూడా కానుకను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ఇలాంటి కానుకలు ఎన్నైనా అందజేస్తామని తెలిపారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తెలంగాణ విలీనా దినోత్సవంలో పాల్గొన్న డాక్టర్ రవి నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ : తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా గాంధీభవన్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ నియోజకవర్గ, ఆర్ఎన్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వడ్త్యా రవి నాయక్., పాల్గొన్నారు.. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ తల్లి విగ్రహాన్ని సరికొత్తగా రూపొందించి,గాంధీభవన్లో ఆవిష్కరించారు. రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన ఈ విగ్రహం, జాతీయ జెండాలోని మూడు రంగులను, చీరకు అద్దారు. ఎడమ చేతిలో జొన్న కాడలు ఉంచారు. మెడలో వెండి కడియం, కాళ్లకు మెట్టెలు ప్రత్యేకంగా ఉన్నాయి. మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం తల్లి. పల్లెదనం, అమ్మలోని కమ్మదనం కలగలిసిన రూపం మన తెలంగాణ తల్లి. నిరాడంబరం మన తల్లికి ఆబరణం. సంపన్నవర్గాలను చల్లగ చూసే మన తెలంగాణ తల్లి బిడ్డలుగా గర్విద్దాం. రేవంత్ రెడ్డి విగ్రహావిష్కరణ చేశారు.



## యాదగిరిగుట్టలో ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

యాదాద్రి వార్త మిర్రర్. యాదగిరిగుట్ట బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో యోచన దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేశారు అనంతరం కాచారం గ్రామంలో పాఠశాలలో జెండా ఆవిష్కరణ చేసి పాఠశాలకు బెంచీలు అందజేశారు. యాదగిరిగుట్ట బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## భరతమాత సేవకుడికి జన్మదిన వేడుకలు

చిట్యాల : వార్త మిర్రర్ : భరతమాత సేవకుడిగా నిరంతరం దేశాభివృద్ధి కోసం పరితపించే ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ నేతృత్వంలో కేక్ కట్ చేసి..స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం సివిల్ ఆస్పత్రిలో పండ్లను పంపిణీ చేసి డెలివరీ అయిన బాలింతలకు వెయ్యి రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సేవ, అంకితభావం, దేశ రక్షణ కోసం ప్రధాని మోడీ ప్రతిక్షణాన్ని దేశ సేవకు అంకితం చేశాడని కొనియాడారు. భారత్ ను విశ్వ గురువుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నాడని.. దేశానికి అటువంటి ప్రధాన సేవకుడైన నరేంద్ర మోడీకి కోట్లాదిమంది బిజెపి కార్యకర్తల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నేరెడుగొమ్ము కస్తూర్బా పాఠశాల ఎసీ సస్పెండ్

నేరెడుగొమ్ము సెప్టెంబర్ 17 :కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి సైదమ్మను సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్త ర్వులు జారీ అయినట్లు ఎంఈవో సామ్యనాయక్ తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినీలకు మెనూ పాటించడం లేదని, ఆగస్టు 28న కురిసిన వర్షానికి పాఠశాలలో విద్యార్థినీల పాఠ్యపు స్తకాలు తడిసిపోయాయి. ఈ విషయమై పాఠశాల విద్యార్థినీలు నిరసన తెలిపా రు. పాఠశాల సందర్శనకు ఇచ్చిన డిసిడిఓ సరి తకు మెనూ పాటించడం లేదని, పాఠ్యపుస్తకాలు తడిసిన విష యమై విద్యార్థినీలు ఫి ర్యాదు చేశారు. విచారణ చేపట్టిన డిసిడివో ప్రత్యేక అధికారి సై దమ్మ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుం దని భావించి మెమో జారీచేసిందని, అందుకు నిర్లక్ష్యం సమా దనం ఇవ్వడంతో ఆమెను స స్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసి నట్లు ఎంఈవో తెలిపారు.

## తెలంగాణ జాతీయ సమైక్యత 75వ సమ్మేళనానికి కదిలిన దేవరకొండ గిరిజన సైన్యం



దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ : హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లో కొమరంభీం ఆదివాసీ,శ్రీ సంత్ సేవలాల్ బంజారా భవనం ప్రారంభోత్సవం సందర్భంగా కేసీఆర్ తెలంగాణ జాతి యావత్తు బంజారా సంప్రదాయం,సంస్కృతి ఉట్టి పడేలా బంజారా భవన్ నిర్మించి ప్రారంభించనున్న కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఆదివాసీ, గిరిజన సమ్మేళనానికి వెళ్లిన గిరిజనులు దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని గిరిజన తండాల నుంచి శనివారం హైదరాబాద్ లో జరుగనున్న ఆదివాసీ గిరిజన సమ్మేళనానికి భారీగా తరలి వెళ్లారు. ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆదేశానుసారం నియోజకవర్గంలో గిరిజనులు డప్పు చప్పుళ్ళు, నృత్యాలతో ర్యాలీ నిర్వహించి బయలుదేరినట్లు మర్రిచెట్టు తండా సర్పంచ్ శ్రీనునాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఉపాధ్యాయులు కార్యకర్తలు వార్డ్ మెంబర్లు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు తరలి వెళ్లారు..

## ఫోటో & వీడియోగ్రాఫర్స్‌ల నూతన కార్యవర్గం

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మండల ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం ను బాలనర్సింహ స్వామి గుడి దగ్గర జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయ్యన్న ,జిల్లా సహాయకార్యదర్శి ముప్పు సుఖేందర్ రెడ్డి,మండల మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు ఏళ్ల బయ్యన్న గౌరవ సలహాదారులు మెండే నర్సింహా అధ్యక్షులు ఆవుల ఆనంద్ ఉపాధ్యక్షులు సిలివేరు పరమేష్ ప్రధాన కార్యదర్శి కురాకుల సుధీర్ కోశాధికారి గా నల్ల నర్సిరెడ్డి సహాయ కార్యదర్శి లు అవిశెట్టి మల్లేష్ ,భయ్యా రవి ప్రచార కార్యదర్శి జిట్టా నరేష్ కార్యవర్గ సభ్యులు చొప్పరి లింగస్వామి ,చెన్నోజు సాత్విక్ ,మునిగాల శ్రీకాంత్ కుటుంబ భరోసా ఇంఛార్జి దేవనబోయిన సైదులు ఎన్నిక కావడం జరిగింది.



ఈ కార్యక్రమంలో దుడ్డు చంద్రం,ఎద్దు శేఖర్ ,పబ్బు సత్తయ్య,గంజి గోవర్ధన్, చిట్యాల నాగరాజు,నూనె యాదగిరి,చిలివేరు కృష్ణ,చిర్ర గొని శ్రీను,చిర్రగోని రమేష్ ,జట%శీ%గి శేఖర్,చొప్పరి లింగస్వామి,చాపల సతీష్ ,శ్రీధర్,శ్రీకాంత్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ పందిరి గీత జన్మదిన సందర్భంగా మున్సిపల్ కార్మికులకు అన్నదాన కార్యక్రమం



చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ 6 వార్డు కౌన్సిలర్ ఆర్యవైశ్య మహిళా జిల్లా అధ్యక్షురాలు పందిరి గీత రమేష్ ల జన్మదిన సందర్భంగా వారికి శాలువా కప్పి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి అనంతరం పందిరి గీత జన్మదిన సందర్భంగా మున్సిపల్ కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి వనం వెంకటేశ్వర్లు పాటి మాధవరెడ్డి పొన్నం లక్ష్మయ్య జిట్టా చంద్రకాంత్ కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య సిలివేరు మౌనిక శేఖర్ జిట్ట బొందయ్య రుద్రవరం పద్మ యాదయ్య ఎండి షకూర్ వరకాంతం నరేందర్ రెడ్డి దాసరి నరసింహ రంగ వెంకన్న పోలపల్లి సత్యనారాయణ చిత్రగంటి ప్రవీణ్ గ్యార ఇస్తారి మరియు వివిధ పార్టీ నాయకులు అంగన్వాడీ టీచర్లు మున్సిపల్ కార్మికులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కమ్యూనిస్టుల పోరాట కృషి ఫలితమే

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్య

చిట్యాల వార్త మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల మండల వివిధ గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన నాయకులు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ పేదలకు వెట్టిచాకిరీ విముక్తి ,పది లక్షల ఎకరాల భూమి పంపిణీ కమ్యూనిస్టు ల పోరాట కృషి ఫలితమే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలను పురస్కరించుకొని చిట్యాల మండలం గుండ్రాంపల్లి,వెలిమినేడు,ఉరుమడ్ల,చిన్న కాపర్తి గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపాలకు,చిత్రపటాలకు పూలమాల లు వేసి జోహార్లు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,మండల నాయకులు కత్తుల లింగస్వామి, నారబోయ్న శ్రీనివాసులు,ఐతరాజు నర్సింహ,శీలా రాజయ్య,రుద్రారపు



పెద్దులు, లడే రాములు,బొబ్బిలి సుధాకర్ రెడ్డి,యం డి జహంగీర్, బీమిడి చంద్రారెడ్డి,అరూరి శంభయ్య,పంది నరేష్,దేశబోయ్న నర్సింహ, లింగస్వామి, మామిడి హన్మంతు,కొనేటి రాములు,లోడె విష్ణు మూర్తి, యల్లం వీరయ్య,బెలిజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ : భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల



యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి పట్టణంలో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు ఎంపీడీవో కార్యాలయంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాధన పోరాటంలో వివరించారు ఆనాటి త్యాగాల పోరాట ఫలితమే నేటి తెలంగాణ అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బిక్కు నాయక్ జడ్పిటిసి సుబ్బారు బీరు మల్లయ్య కాంగ్రెస్ జడ్పీ ఫోర్ లీడర్ డాక్టర్ ఉడుదుల నగేష్ ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఎంపీ ఓ అనురాధ దేవి ఎంపిటిసిలు రాష్ట్రాల మల్లేష్ యాదవ్ రాంపల్లి కృష్ణ రైతు సమన్వయ సమితి మండల కమిటీ కన్వీనర్ కంచి మల్లయ్య పాల్గొన్నారు

## తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాల వల్ల దేశభక్తి పెంపొందుతుంది: సర్పంచ్ మనీష్

వార్తా మిర్రర్, యాదాద్రి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం భువ నగిరి మండలం వడాయి గూడెం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గుండు మనీష్ కుమార్ పాలకవర్గం గ్రామ పెద్దలతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ ఐక్యత సమైక్యత దినోత్సవ వేడుకలను అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉప సర్పంచ్ నీళ్ల పోశెట్టి గౌడ్ పంచాయతీ కార్యదర్శి ఆమని, పాలకవర్గం సభ్యులు కళ్ళెం కృష్ణ గౌడ్, బబ్బురి సాగర్ గౌడ్, పబలా రమేష్, కోట పోచయ్య , కోటస్వామిదాస్, చుక్కల కమలమ్మ, సంతోష, మాధవి, టిఆర్ఎస్ నాయకులు చుక్కల శంకర్ యాదవ్, జక్కుల చంద్రయ్యయాదవ్, గుండు రవి గౌడ్ పాల్గొన్నారు.



## కెసిఆర్ పోలీసు వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నాడు

### ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి



మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసుల జులుం కు నిరసనగా శనివారం శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన తెలుపటానికి రాగా పట్టణ టు టౌన్ పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇది తెలిసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులురెడ్డి నూకల వేణుగోపాల్ రెడ్డి కార్యకర్తలతో రాఘవ టాకీస్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలుపుతున్న గా పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి వారిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారు. ఇది తెలిసిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి వారిని పరామర్శించడానికి వెళ్లగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడంతో ఈ విషయం తెలిసిన నల్గొండ పార్లమెంటు సభ్యులు ఉత్తంకుమార్ రెడ్డి పోలీస్ స్టేషన్ కాంగ్రెస్ కార్యకర్తలు విడిపించారు. ఈ సందర్భంగా ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తెలంగాణ పోలీసు వ్యవస్థకు దేశవ్యాప్తంగా మంచి పేరు ఉండేది అని ఏడు కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతిభగల పోలీసు అధికారులను పక్కనబెట్టి తన ప్రభుత్వానికి గులాంగిరి చేసే వారికి పోస్టింగ్లు ఇస్తూ పోలీసు వ్యవస్థను పూర్తిగా టీఆర్ఎస్ కార్యకర్తల ప్రవర్తిస్తున్నారని మిర్యాలగూడ పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలపై నిర్బంధాన్ని గురిచేస్తున్నారని దీనిని కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటామని అన్నారు. నిన్న జరిగిన ఎల్ఇడి డిస్నీ దుర్ఘటనలో గాయపడ్డ విద్యార్థులను పరామర్శించడానికి వెళ్లిన బత్తుల లక్ష్మారెడ్డి పై టూ టౌన్ సిఐ దౌర్జన్యాన్ని ఖండిస్తున్నా మని అన్నారు. ఇకనైనా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తేలేదని అన్నారు. వీరి వెంట బత్తుల లక్ష్మారెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి , రామకృష్ణ ,బెజ్జం సాయి, అజహరుద్దీన్ తదితరులు ఉన్నారు.



## ఆమంగల్ మల్లన్న స్వామి గుడిని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ రాఘవేందర్ రెడ్డి

ఆమనగల్ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ : అమనగల్ యాదవ సంఘము ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమ ంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేం దర్ రెడ్డి విచ్చేసి మల్లన్న గుడికి నిధులు కేటాయి ంచారు. యాదవ సంగం అధ్యక్షుడు తోట గిరి యాద వ్ , సంగం సభ్యులు ముక్కెరి కృష్ణయ్య,తోట మల్లేష్, తోట శ్రీనివాస్, కావటి లక్ష్మయ్య ,ముక్కెరి వెంకటేష్, జెనిగల గిరి, బైకని శివ .తోట జంగయ్య,జల్లెల జంగ య్య, నారమోని యాదయ్య కావటి వెంకటేష్,తోట ఆనంద్,తోట నర్సింహ,టిల్లు యాదవ్,శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

### పూర్తి ఇండ్ల నిర్మాణానికి ఉప్పల చేయూత

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 17 తలకొండపల్లి : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన బొచ్చుపల్లి రోశయ్య ఆనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఈ విషయం యువ నాయకుడు తలకొండపల్లి మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్ ద్వారా తెలుసుకున్న తల్లకొండపల్లి జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తన ట్రస్ట్ ద్వారా 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. తలకొండపల్లి సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి 2000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య 2000 రెండు వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య , ఎంపిటిసి జోగు రమేష్, మండల్ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్, ఉప సర్పంచ్ మణికంఠ, యాదయ్య బి. వెంకటయ్య బి. రాములు బి. లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





## నాగార్జునసాగర్ ఎడమ కాలువ గండి పడిన ప్రాంతాన్ని సందర్శించిన ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా నిడమనూరు మండలంలో సాగర్ ఎడమ కాలువకు గండి పడి వేలాది ఎకరాల పంట నష్టం జరిగిన ప్రాంతాన్ని నల్లగొండ పార్లమెంటు సభ్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి శనివారం గండి పడిన ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న నీటిపారుదల అధికారులతో మాట్లాడి సాగర్ ఎడమ కాలువ కు మరమ్మతులు చేయాలని ,గండి పడిన ప్రాంతాన్ని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందజేయాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ వాస్తవంగా ఎనిమిది గంటల కరెంటు ఇస్తున్నారని అన్నారు. సాగర్ ఎడమ కాలువ కు చాలా ప్రాంతాలలో ప్రమాదం పొంచి ఉన్నందున ఆ ప్రాంతాల లో కాలువ కట్టను బాగు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



### జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గుమ్మకొండ రాజు ఉపసర్పంచ్

వార్త న్యూస్ సెప్టెంబర్ 17 కల్వకుర్తి : నాగర్ కర్నూల్ డిస్టిక్ కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో తెలంగాణ జాతీయ సమైకత్య వజ్రోత్సవాలలో భాగంగా జాతీయ జెండాను ఎగరవేసిన ఉపసర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మకొండ రాజు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏ.జంగయ్య ఎంపిటిసి శోభ శేఖర్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్ వార్డ్ మెంబర్లు మౌనిక మల్లయ్య సెక్రటరీ ఇందిరా కో ఆప్షన్ మెంబర్లు టిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి గుమ్మకొండ ఆనంద్ గౌడ్ సంఘం అధ్యక్షుడు జంగయ్య గౌడ్ గ్రామ నాయకులు జంగయ్య గుమ్మకొండ సాయన్న గుమ్మకొండ వెంకటయ్య పాల్గొన్నారు

## ఎస్ఐ ధర్మేశ్ ను సన్మానించిన సర్పంచ్ గోదాదేవి ఎగిరిశెట్టి సత్యం



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 17అమనగాల్ : రంగారెడ్డి జిల్లా అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో పోలీసు శాఖ వారు చేపట్టిన బదిలీల్లో ఆమనగల్లు ఎస్సై ధర్మేశ్ హైదరాబాద్ లోని పేట్ బషీరాబాద్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎగిరిశెట్టి సత్యం టిఆర్ఎస్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ మరియు ఆమనగల్ మండలం సర్పంచ్ సంఘం అధ్యక్షులు ఎస్సై ధర్మేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు సన్మానం చేయడం జరిగింది ఎస్సై ధర్మేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



### ఆమంగల్ మండలం నూతన ఎస్సైగా సుందరయ్య యాదవ్

సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ : ఆమనగల్ మండల నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన సుందరయ్య యాదవ్ కి ఎన్ ఎస్ యుఐ బృందం హృదయపర్వక శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫరీద్ ఎన్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



### నందనవనంలో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు

హస్తినాపురం వార్త మిర్రర్: హస్తినాపురం డివిజన్లోని నందనవనం కాలనీలో తెలంగాణ జాతీయ వజోత్సవాల భాగంగా హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత పాల్గొన్నారు నూతనంగా నిర్మించిన తెలంగాణ సచివాలయమునకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ సత్యం చారి రెడ్డిమాల పెద్ద కృష్ణ నరేష్ కుమార్ చంద్రశేఖర్ రెడ్డి అరుణ్ కుమార్ , సంచి విష్ణు దర్వాజల నరసింహ అనిత ఆదిలక్ష్మి సైదా బేగం యాదమ్మ వార్డ్ మెంబర్ మణెమ్మ తదితరులు పాల్గొన్నారు



### శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్

హస్తినాపురం వార్త మిర్రర్ : విశ్వకర్మ జయంతి సందర్భంగా చంపాపేట్, కర్మన్ ఘాట్, బైరమల్ గూడ, విశ్వబ్రాహ్మణ సంఘం మరియు వనస్థలిపురం విశ్వకర్మ స్వర్ణకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ . ఈ కార్యక్రమంలో కన్నేకంటి వెంకటేశ్వర్లు, చిలుమోజు సంతోష్ కుమార్, నరసింహ చారి, సాయికుమార్, బాలకృష్ణ చారి, అంజయ్య చారి, రాచకొండ ఢిల్లీశ్వర చారి, నారాయణ దాసు నరసింహ చారి, దాసోజు దామోదర్ చారి, సరస్వతి,స్వప్న, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తోంది

### దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్



దేవరకొండ సెప్టెంబర్ 17 వార్తమిర్రర్ : సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని దేవరకొండ శాసన సభ్యులురవీంద్ర కుమార్ అన్నారు.శనివారం తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ జాతి 1948 సెప్టెంబర్ 17న స్వతంత్రం పొందిందన్నారు. చిన్న రాష్ట్రమైన, కొత్త రాష్ట్రమైన తెలంగాణ దేశంలోనే అభివృద్ధి లో ముందుందని అన్నారు.తెలంగాణ ప్రజలు జాతీయ సమైక్యతకు చిహ్నం అని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతకు తెలంగాణ పాటుపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,జడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, పిఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,రైతు బంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ, కమిషనర్ వెంకటయ్య,అవిరినేని గోపాల్ రావు,బురన్, వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన నిజాం విముక్తి దినోత్సవం



దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ బిజెపి కార్యాలయంలో తెలంగాణ విమోచన నిజాం విముక్తి దినోత్సవం సందర్భంగా స్థానిక దేవర కొండ లో కీర్తిశేషులు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య అనంతరం రజాకర్లపై కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ప్రజా ప్రతినిధి ఫ్లోర్ లీడర్ గాజుల మురళి ఆవిష్కరించడం జరిగింది. సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శులు జల్దా భాస్కర్ సముద్రాల సహదేవ్ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పగిళ్ల సాగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు సొనగంటి రవి ప్రసాద్ రెడ్డి శంకర్ జోనల్ ఇంచార్జ్ వస్కుల సుధాకర్ ఓబీసీ మోర్చా కన్వీనర్ చిలక రాజు, శ్రీను, ఇడం రవి, గంజి హరి,శేఖర్ రెడ్డి, మల్లేష్ నాయక్,రాపోలు శ్రీను,గణేష్, కాసుల శంకరయ్య, అప్పంఅజయ్, వలసాని వెంకన్న పాల్గొన్నారు.

## బంజారా భవన్ ప్రారంభోత్సవానికి బయలుదేరిన కడ్తాల్ జెడ్పిటిసి జడ్పిటిసి దశరథ్ నాయక్. గంప వెంకటేష్ గుప్తా

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 17 కడ్తాల్ : బంజారా భవన్ ప్రారంభానికి కడ్తాల్ నుండి భారీగా తరలిన బంజారాలు తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నిర్మించిన సేవాలాల్ బంజారా భవనం ప్రారంభోత్సవానికి కడ్తాల్ గిరిజన ముద్దుబిడ్డ, గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన బిడ్డలు ప్రారంభోత్సవాన్ని కళ్లారా చూడడానికి భారీ సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి జాతీయపతాకంతో ర్యాలీని ప్రారంభించారు. గిరిజనుల అభివృద్ధి కోసం పాటుపడుతున్న కేసీఆర్ ప్రభుత్వానికి తప్పకుండా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఏపీఎం రాజేశ్వరి, ఏపీఎం మధుసూదన చారి,



పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వీరయ్య, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపిటిసి లచ్చిరాం నాయక్, ప్రియా రమేష్, సర్పంచులు తులసి రామ్ నాయక్, భారతమ్మ నరసింహ గౌడ్, డైరెక్టర్ సేవ్య నాయక్, అధికారులు, ప్రజా ప్రతినిధులు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి : రామావత్ రమేష్ నాయక్



దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్:: బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ వియోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సామాజిక ఉద్యమ నాయకులు పెరియర్ ఈ వి రామస్వామి నాయకర్ జయంతిని ఘనంగా బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జీ రామావత్ రమేష్ నాయక్,దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంభవ్ లు పాల్గొని మాట్లాడుతూ రైతుల సాయుధ పోరాటం వల్ల ఎందరో మహనీయుల పోరాటం వల్ల తెలంగాణ భారతదేశం యూనిట్లో కలవడం జరిగింది. నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన తెలంగాణ వియోచన దినోత్సవం కానీ ఈ పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇప్పుడున్న నయా నవాబు కేసీఆర్ ప్రజలను పెట్టి పిడిస్తున్నారు కెసిఆర్ ని గద్దె దించి బహుజన రాజ్యం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని అలానే సామాజిక ఉద్యమ నాయకులు పెరియార్ ఈవి రామస్వామి నాయకర్ సమాజంలో జరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా అదే విధంగా మూడ నమ్మకాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్యవంతం చేయడం జరిగిందని తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు ఎర్ర యాదయ్య,ముదిగొండ మొగులయ్య, గొట్టి శ్రీరాములు,చిన్నపాక నరేష్, నల్ల ప్రసాద్,కేర్మేటి సైదులు,కొనరెడ్డి వెంకటయ్య,గాలి ప్రకాష్,బాలునాయక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్సిపేటలో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత వారోత్సవాలు

**వారోత్సవాలలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న గ్రామ సర్పంచ్ కోడారి సునీత రమేష్ యాదవ్**



తెలంగాణ జాతీయ సమైక్యత వారోత్సవాలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని స్థానిక సర్పంచ్ కోడారి సునీత రమేష్ యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 17 సెప్టెంబర్ 2022 నాటికి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమై 75వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు తెలంగాణ జాతీయ సమైక్యత వారోత్సవాలను ఘనంగా నిర్వహించి మన చరిత్రను భావితరాలకు చాటిచెప్పేలా కృషి చేయాలని పిలుపునిచ్చి..పోరాడి సాధించుకున్నతెలంగాణను.. బంగారు తెలంగాణగా నిర్మించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సఫలీకృతులయ్యారని కొనియాడారు. అన్ని వర్గాల ఆర్థిక అభ్యున్నతే ధ్యేయంగా.. సమీక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ దేశానికి దిక్సూచిగా తీర్చిదిద్దారని తెలిపారు.

## విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు రవీంద్రకుమార్

దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి ఆయన అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,జడ్పీటీసీ



మారుపాకుల అరుణసురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,రైతు బంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ,వాడిత్య దేవేందర్, మూడవత్ జయప్రకాష్ నారాయణ, మహమ్మద్ రైస్,బురన్, వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ,చిత్రం ప్రదీప్,రాఘవ చారి,రమా చారి,రామకృష్ణ, ఎన్.ఎన్.చారి,తదితరులు పాల్గొన్నారు.



### చిట్యాల పోలీస్ స్టేషన్ లో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత వారోత్సవాలు

చిట్యాల : వార్త మిర్రర్ : రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ జాతీయ సమైక్యత వారోత్సవాల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సర్కిల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిట్యాల సీఐ పులి వెంకట్ గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ.. రజాకార్ల పాలన నుండి స్వతంత్ర భారతంలో హైదరాబాద్ సంస్థానం విలీనం అయినందున ప్రభుత్వం తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వస్తే.. హైదరాబాద్ సంస్థానం మాత్రం స్వతంత్ర భారతంలో విలీనం కాలేదని..ఎందరో నిజాం వ్యతిరేక పోరాట యోధులు చేసిన పోరాటాల ఫలితంగా.. సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో తెలంగాణకు విముక్తి లభించిందన్నారు.



### రేగొండలో ఘనంగా వజ్రోత్సవాలు

రేగొండ:వార్త మిర్రర్ : తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల్లో భాగంగా టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, పిఏసిఎస్ చెర్మన్ నడిపల్లి విజ్ఞాన్ రావు, రైతు బందు జిల్లా కో ఆర్డినేటర్ హింగే మహేందర్, ఎంపీటీసీ మైస బిక్షపతి, పిఏసిఎస్ వైస్ చెర్మన్ సామల పాపిరెడ్డి, గండ్ర యువసేన అధ్యక్షులు గంజి రజినీకాంత్ ఎంపీటీసీ లు కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, అయిలి శ్రీధర్, మాజీ ఎంపీటీసీ పట్టెం శంకర్, మండల ప్రధాన కార్యదర్శి గోగుల అశోక్ రెడ్డి, కొల్గురి రాజేశ్వర్ రావు, కోటంచ వార్డ్ సభ్యులు కోడెపాక మొగిలి, యూత్ అధ్యక్షులు పేరాల ప్రశాంత్ రావు, యూత్ నాయకులు ఎడ్ల అనుష్ రెడ్డి, గండ్ర సోషల్ మీడియా మండల ఇంచార్జి దాట్ల రాజేందర్,శ్రీకాంత్, గణేష్ రెడ్డి,గూడెప్పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దామల్ల సమ్మయ్య, గ్రామ నాయకులు,యూత్ నాయకులు,మండల నాయకులు, జిల్లా నాయకులు, గండ్ర అభిమానులు, తెరాస కుటుంబ సభ్యులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



### కనకదుర్గ దేవాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

చిట్యాల వార్తా మిర్రర్: : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రం కనక దుర్గ కూడలిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కురెళ్ళా శ్రీను జాతీయ జెండా ను ఎగరవెసి, ఆనాడు తెలంగాణ ఏర్పాటుకు ఆపరేషన్ పోలో నిర్వహించి నిజాం సర్కార్ మేడలు వంచి తెలంగాణ ప్రజలకు విమక్తి ప్రసాదించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘనంగా నివాళులు అర్పించారు, ప్రధాని నరంద్ర మోడీ గారి జన్మ దినాన్ని పురస్కరించుకుని కనక దుర్గ గుడిలో అర్చన నిర్వహించారు. బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్దన్,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న,కోళ్ల స్వామి,దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాస శ్రీనివాస్,కిసాన్ మూర్చ జిల్లా నాయకులు కన్నేబాయిన మహలింగం ,నియోజకవర్గ కిసాన్ మోర్చ కన్వీనర్ జీట్ట కృష్ణ,శక్తి కేంద్రం ఇంచార్జీ జయారాపు రామకృష్ణ, సీనియర్ సిటిజన్ కన్వీనర్ వెలుపల్లి సుదర్శన్,కో కన్వీనర్ పల్లె యాదయ్య,మహిళా మోర్చ అధ్యక్షురాలు కుక్కల నాగమణి,దళిత మోర్చ అధ్యక్షుడు జిత్త శేఖర్, మైనార్టీ మోర్చ అధ్యక్షడు. సలీం, సీనియర్ నాయకులు చకిలంమెట్ల అశోక్, గుండాల నరేష్,విష్ణు పాల్గొన్నారు.




### కామ్రేడ్ రావి నారాయణరెడ్డి 31వ వర్ధంతి సభలో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలో కామ్రేడ్ రావినారాయణ రెడ్డి గారి 31వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు జగదీష్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి , నల్లగొండ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భువనగిరి టిఆర్ఎస్ నాయకులు బొల్లెపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## టేకుమట్ల నూతన ఎస్సైగా చల్లా రాజు



టేకుమట్ల: వార్త మిర్రర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సర్కిల్ పరిధిలోని టేకుమట్ల ఎస్సైగా చల్లా రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమలాపురం మండలము వెంకటేశ్వరపల్లె గ్రామానికి చెందిన చల్లా రాజు 2014 బ్యా చ్ కు చెందిన ఎస్ఐగా పోలీస్ శాఖలో ప్రవేశించి..ములుగు పోలీస్ స్టేషన్ లో ప్రొఫెషనరీ ఎస్సైగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా మొగుళ్ళపల్లి ఎస్సైగా రిపోర్ట్ చేసి మూడు సంవత్సరాలు విజయవంతంగా విధులు నిర్వహించి..మండలంలో అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందారు. ఈ సందర్భంగా టేకుమట్ల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన చల్లా రాజు మాట్లాడుతూ.. టేకుమట్ల మండల ప్రజలు మధ్య దళారులను నమ్మకుండా..ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం నేరుగా టేకుమట్ల పోలీసులను సంప్రదించాలని.. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు సత్వర చర్యలు తీసుకునేందుకు పోలీసులకు ప్రజలు అన్ని విధాలా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.



## తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాల వల్ల దేశభక్తి పెంపొందుతుంది: సర్పంచ్ మహిపాల్

వార్తా మిర్రర్,17 సెప్టెంబర్ సిద్దిపేట జిల్లా కొండపాక మాత్ పల్లి : గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల లో భాగంగా జాతీయ పతాకావి ష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చలి మహిపాల్, ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి,వార్డు మెంబర్లు,కో ఆప్షన్ మెంబర్లు, గ్రామ పెద్దలు,యువత, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్త,వి వో లీడర్లు, మహిళలు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొని ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.



## అనునిత్యం పేదల క్షేమం కోసం ఐక్యత ఫౌండేషన్

**మృతి చెందిన లాలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఐక్యత ఫౌండేషన్**

**ఆర్థిక సాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 17 ఆమనగల్ : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ ఆమనగల్ లో మృతుని కుటుంబానికి 5000 వేల ఆర్థిక సాయం అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుకిరెడ్డి రాఘవేందర్రెడ్డి లాలమ్మ ఆనారోగ్యంతో అకస్మాత్తుగా చనిపోయారు.విషయం తెలుసుకున్న సత్యం,మల్లేష్నాయక్,కొండల్,జగన్, రమేష్ నాయక్,భీముడు నాయక్,వెంకటేష్,మసున గిరి, మృతుని కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ విషయాన్ని ఐక్యత ఫౌండేషన్ దృష్టికి తీసుకువెళ్లారు.స్పందించిన ఐక్యత పౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు



## కొంపల్లిలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే

వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 : తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆశా వర్కర్లకు యూనిఫాంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, మాజీ ఎంపిపి సన్న కవిత శ్రీశైలం యాదవ్ మరియు అధికారులు, స్థానిక కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కొంపల్లిలో "ఇండియన్ స్వచ్ఛత లీగ్ ర్యాలీ"ని ప్రారంభించిన ఎమ్మెల్యే

వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లిలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఇండియన్ స్వచ్ఛత లీగ్ ర్యాలీ"ని ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంపల్లిని గార్బేజ్ ఫ్రీ సిటీగా మార్చేందుకు ప్రజలు సహకారం అందించాలని అన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మనకు అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలంతా బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, కమిషనర్ రఘు, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, మాజీ ఎంపిపి సన్న కవిత శ్రీశైలం యాదవ్ మరియు అధికారులు, స్థానిక కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి నాయకులు

రేగొండ వార్త మిర్రర్ : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రేగొండ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి అధ్యర్యంలో బిజెపి మండల పార్టీ కార్యాలయంలో జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపన్న మాట్లాడుతూ. మాన్య శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందామని సైనిక చర్య ద్వారా వల్లభాయ్ పటేల్ నిజాం చెర నుండి రాష్ట్ర ప్రజలను కాపాడారు . కెసిఆర్ కేంద్రం ప్రభుత్వ ఒత్తిడి చేయడం వల్లనే విమోచన దినోత్సవని అధికారికగా నిర్వహించడం జరుగుతుంది. అన్ని రాష్టంలో బీజేపీ అధికారంలోకి రాగేనే విమోచన దినని ఘనంగా నిర్వహిస్తాం. తెలంగాణ ప్రజల కు స్వాతంత్రం 1948 సెప్టెంబర్17 వచ్చింది. ఎంతోమంది ప్రాణ త్యాగం వల్ల వచ్చిందని పాపన్న అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శ ఏడునుతుల నిశిధర్ రెడ్డి ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలుసనీ తిరుపతి రావు, జిల్లా నాయకులు బుచ్చి రెడ్డి, లింగ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు,ముష్క నరేందర్, తూర్పటి మల్లేష్, సామల నరేందర్, శంకర్, పున్నం రఘు ,అది రెడ్డి రాకేష్, చల్ల విక్రమ్ పాల్గొన్నారు.





## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 74వ వారోత్సవాలు

దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 74వ వారోత్సవాల సందర్భంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో జాతీయ జెండాను సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ పార్లపల్లి కేశవరెడ్డి, పార్టీ జెండాను పట్టణ కార్యదర్శి కామ్రేడ్ జూలూరి వెంకట్రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వలమల్ల ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఎండి మైనుద్దీన్ ,తోటపల్లి నగేష్ ,కందుకూరు శ్రీను, లింగంపల్లి వెంకటయ్య, ఎండి జాకీర్ ,ఆలమోని మల్లయ్య, ఆమనగంటి నరసింహారెడ్డి, పల్లె ఆంజనేయులు, మావిళ్ళ విష్ణు ,అరవింద్, వలమల్ల బక్కయ్య, ఆనందచారి ,మల్లేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అయోధ్య నగర్, గాజులరామారం, సూరారం, ఐడిపిఎల్ లలో ఏర్పాటు చేసిన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్, డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, విశ్వకర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## భక్త అభయాంజనేయ స్వామి ఆలయ మండల పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ పరిధిలోని శ్రీ సాయి కాలనీలో గల భక్త అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన మండల పూజలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. భక్త అభయాంజనేయ స్వామి వారి కృప ప్రజలపై తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కర్నేకంటి పండరి మరియు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్, డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచనం సందర్బంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 కుత్బుల్లాపూర్ సర్కిల్ : సుభాష్ నగర్ డివిజన్ లోని బస్ డిపో వద్ద డివిజన్ అధ్యక్షులు కంది శ్రీరాములు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిజాం కబంధ హస్తాల నుండి తెలంగాణ విముక్తి పొందిన రోజు సెప్టెంబర్ 17 అని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం దారుణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఎం. ఎస్ వాసు, డివిజన్ ఇంచార్జ్ గరిగే శేఖర్ ముదిరాజ్, నాయకులు అంగడి మల్లేష్, గుబ్బల లక్ష్మీనారాయణ, విజేందర్ రెడ్డి, భీమరాజు, మురళి, గణేష్, విగ్నేష్, దేవర రమేష్, బొబ్బ ప్రసాద్, వెంకటేశ్వర్ రావ్, లోచారం రమణ, గుబ్బల రమణ, వల్లూరి ప్రసాద్, నరేందర్, అనుక్, అజీజ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.



## భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు నిర్వహించిన దేవరకొండ బిజెపి నాయకులు



దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ శాఖ గుండాల అంజయ్య ఆధ్వర్యంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పల వెంకటేష్ పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్ ఫ్లోర్ లీడర్ గాజుల మురళి పట్టణ ప్రధాన కార్యదర్శిలు జల్దా భాస్కర్ సముద్రాల సహదేవ్ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పగిళ్ల సాగర్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్లేష్ నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు సోన గంటి రవి ప్రసాద్ రెడ్డి శంకర్ ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ చిలక రాజు శ్రీను ఇడం రవి గంజి హరి రాపోలు శ్రీను శేఖర్ రెడ్డి కాసుల శంకరయ్య అప్పం అజయ్ గణేష్ వలసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన సుంకేట అన్వేష్ రెడ్డి నర్సారెడ్డి భూపతిరెడ్డి



వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 కుత్బుల్లాపూర్ సర్కిల్ : తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి తో కలిసి జాతీయ జెండా ఎగురవేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి,129 డివిజన్ మెంబర్షిప్ఇంచార్జి నీలి రహ్మతుల్లా,126 డివిజన్ మెంబర్షిప్ ఇంచార్జి గడ్డమీది భరత్ గౌడ్,మిద్దెల సీతారాం రెడ్డి, శ్రీనివాస్, దినేష్,పాల్,బత్తుల చిరంజీవి, రాయల దీపక్, చింతకింది సురేష్ పాల్గొన్నారు.



## తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ప్రగతినగర్ అమర వీరుల స్తూపం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేసిన మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 ప్రగతి నగర్ : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ప్రగతినగర్ అమర వీరుల స్తూపం వద్ద ఎన్ఎంసి తెరాస జాయింట్ సెక్రటరీ దండుగుల స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ సమైక్యతా వజ్రోత్సవ వేడుకలలో భాగంగా మేయర్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేయడం జరిగింది. కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు, గాజుల సుజాత,ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు జ్యోతి సతీష్, వాణీ,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, బొర్రా చందు,ఆవుల జగదీష్ యాదవ్, ఆయా డివిజన్ తెరాస అధ్యక్షులు,మరియు అనుబంధ కమిటీల సభ్యులు దశరథ్,కుమార్ భూపతి,మంజునాథ,సుబ్బారెడ్డి, శ్రీనివాస్,మహిళా నాయకురాలు స్వర్ణ కుమారి, సీనియర్ నాయకులు,యువ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.



## బంజారా ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే

వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 కుత్బుల్లాపూర్ సర్కిల్ : హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లో నూతనంగా నిర్మించిన సేవాలాల్ బంజారా భవన్ ను ఈరోజు ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారిచే ప్రారంభమైన నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం నుండి వెళ్తున్న బంజారాల ర్యాలీని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తారా సింగ్ పాల్గొన్నారు




## గాంధీ భవన్ లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ తెలంగాణ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతిరెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 కుత్బుల్లాపూర్ : గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మరియు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి,125 డివిజన్ మెంబర్షిప్ ఇంచార్జి సొంటిరెడ్డి పున్నారెడ్డి, 129 డివిజన్ మెంబర్షిప్ ఇంచార్జి నీలి రహ్మతుల్లా,126 డివిజన్ మెంబర్షిప్ ఇంచార్జి గడ్డమీది భరత్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు రజాక్,ఏఐసీసీ హ్యూమన్ రైట్స్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగు రాధాకృష్ణ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు రాజశేఖర్, అభిషేక్,మిద్దెల సీతారాం రెడ్డి,పూర్ణచందర్, శ్రీనివాస్, దినేష్,పాల్,బత్తుల చిరంజీవి, రాయల దీపక్, చింతకింది సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుదపోరాటానికి అసలు వారసులు కమ్యూనిస్టులే: సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 గాజులరామారం సర్కిల్ : గాంధీనగర్ సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుదిపోరాట వార్షికోత్సవాల సందర్భంగా నాంపల్లి ఎక్సిబిషన్ గ్రౌండ్లో జరిగిన సభకు మండల సమితి తరపున పాల్గొనడానికి సీపీఐ కార్యకర్తలతో భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుదపోరాటం వల్లే నిజాం నిరంకుశ పాలన ముగిసి భారతదేశంలో విలినమైందని అన్నారు.పది సంవత్సరాల క్రితం వరకు ఈ ఉత్సవాలను ఎవ్వరూ చెయ్యకపోయేవారని కేవలం కమ్యూనిస్టులు జరిపారని అన్నారు. కానీ నేడు కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో ని టీఆరెస్ వారు వివిధ పేర్లతో నిర్వహిస్తున్నారని కానీ వారికి ఆ వారసత్వం లేదని కేవలం కిరాయికి తెచ్చుకొని నేడు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్,మండల సహాయ కార్యదర్శులు దుర్గయ్య,రాము,ఏఐవైఫ్ అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్,వెంకటేష్, మండల కార్యవర్గ సభ్యులు సాయిలు,సహదేవ్,వెంకటేష్,జార్జ్,యాకుబ్,రాములు,శ్రీనివాస్,మండల కౌన్సిల్ సభ్యులు సామెల్, సుధాకర్, రవి,శేఖర్,సలెయ్య, ఇమామ్,వెంకట,చారీ, సోమయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి విశాల్ గౌడ్ 132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లో జెండా ఆవిష్కరణ

వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 : కుత్బుల్లాపూర్ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్, ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి విశాల్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 న, హైదరాబాద్ నవాబు పరిపాలన నుంచి మనం విముక్తి అయిన రోజు, మన భారత స్వాతంత్రం రాక ముందు నుంచి, 1857 నుంచే హైదరాబాద్ నవాబు పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన గడ్డ మనది, ఈ రోజున మనం జాతీయ జెండాను ఆవిష్కరించడమనేది నిజమైన పండుగ లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సామల నర్సింహారెడ్డి, గోనె బలవంత్ రెడ్డి, ఠాకూర్ రాజేందర్ సింగ్, పెద్ది మల్లేశం, రత్నం మురళి గౌడ్, ఉలిపి సత్తయ్య, సత్యనారాయణ, వీరారెడ్డి, బండి బిక్షపతి గౌడ్ ,నరహరి గౌడ్, గుడ్డి సత్తయ్య, కృష్ణ, చారీ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అయోధ్యనగర్‌లో విశ్వకర్మ జెండాను ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 జీడిమెట్ల డివిజన్ : అయోధ్య నగర్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, అయోధ్య నగర్ లో, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయం వద్ద, విరాట్ విశ్వకర్మ సంఘం వారు నిర్వహించిన జయంతి వేడుకలకు, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కె.యం.ప్రతాప్ విశ్వకర్మ జెండాను ఆవిష్కరించి, ప్రత్యేక పూజ నిర్వహించారు విరాట్ విశ్వకర్మ సంఘం ముఖ్య సలహాదారులు బాల్రాజ్ చారి,రామాచారి, నారాయణ చారి, సలహాదారులు సత్యనారాయణ చారి, వీరేశం చారి, అధ్యక్షులు కొత్తపల్లి కృష్ణ చారి,ప్రధాన కార్యదర్శి వడ్ల సుభాష్ చారీ, కోశాధికారి ఆంజనేయులు చారి, బ్రహ్మయ్య చారి, ఉపాధ్యక్షులు జనార్ధన్ చారి,అశోక్ చారి, సంయుక్త కార్యదర్శులు నాగరాజు చారి, రమేష్ చారి, బాబు చారి,కార్యదర్శులు ప్రభాకర్ చారి,ఆనంద్ చారి, జగన్నాద్ చారి, ఆంజనేయులు చారి, సత్యనారాయణ చారి, రాజేశ్వర్ చారి, రమేష్ చారి,నరసింహ చారి, రాధాకృష్ణ చారి, అయోధ్య నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు మాద రమేష్, జ్ఞానేశ్వర్,ఉల్ఫి వెంకటేష్, జిట్ట రామేశ్వర రెడ్డి, వురడి మల్లికార్జున్, మధ్యాహ్నపు ఉమామహేశ్వరరావు, జిట్ట బలవంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ జన్మదినాని జాతీయ నిరుద్యోగ దినోత్సవం ప్రకటన

### తాటికోల్ x రోడ్ టీఅమ్మి నిరసన తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకులు




దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ : జాతీయ యువజన కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాలనుసారం, నల్లగొండ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్ సూచన మేరకు నేడు 17 సెప్టెంబర్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాని జాతీయ నిరుద్యోగ దినోత్సవం ప్రకటించిన సందర్బంలో నిరసన కార్యక్రమంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో తాటికొల్ X రోడ్డు వద్ద పద్మ టీ స్టాల్ నందు యువజన కాంగ్రెస్ నాయకులు టీ-అమ్మి నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర రామ్ సింగ్ లు మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది ఏండ్లు పూర్తికావొస్తున్న ఎన్నికల్లో మోడీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఏద్దేవాచేశారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదని చదువుకున్న యువత ని మోసం చేశాడని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ ని గద్దెదింపేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడాలని, ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జర్పుల లక్ష్మి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉమేర్ ఖాసీం, నవీద్ హుస్సేన్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొర్ర నాగరాజు, ప్రధాన కార్యదర్శులు వి. రమేష్ నాయక్, మహ్మద్ ఇంతియాస్,కేతావత్ రమేష్, నేనావత్ జ్యోతి పాండు, ఎన్ ఎస్ యూ ఐ జాతీయ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్.పోలేపల్లి ఎంపీటీసీ మంజుల మోతిలాల్. యువజన కాంగ్రెస్ నాయకులు దుబ్బ చరణ్. కొర్ర బాలకృష్ణ. కేతావత్ రమేష్. భూతం అజయ్ కుమార్. మూడవత్ సాగర్. జలంధర్ గౌడ్. వడిత్య హరి. పులిజాల వెంకట్. వడ్త్యా చైతన్య. ఎస్ డీ మోయిన్ పాష. రమేష్ యాదవ్. లోకేష్ నాయక్.మకట్. స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి

రేగొండ : వార్త మిర్రర్ : స్వతంత్ర భారత విలీనంలో స్వరాష్ట్రంగ విరబూస్తున్న తెలంగాణ అని ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యత వద్రోత్సవాలను పురస్కరించుకొని దామరంచ పల్లె పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం హెచ్ఎం. సంధ్యారాణి మాట్లాడుతూ.. రజాకారుల పాలన నుండి విముక్తి పొంది..స్వేచ్ఛ, స్వతంత్ర భారతదేశంలో విలీనమైన తెలంగాణ ప్రాంతం ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసిందని..పోరాట యోధులను స్మరించుకుంటూ.. ప్రజలు సుఖశాంతులతో తెలంగాణను సుభిక్షం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 రాచరిక పాలన నుండి ప్రజాస్వామ్యం వైపు అడుగులు వేసిన రోజు అని, సువిశాల భారతంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు అని, తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు జరుపు కుంటున్న సందర్భంగా విద్యార్థులకు ప్రజలందరికీ హెచ్ఎం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, మధుకర్ రెడ్డి ,శ్రావణి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, గ్రామ సర్పంచి, వార్డ్ మెంబర్ లు, అంగన్వాడి టీచర్లు, అటెండర్ పాల్గొన్నారు.





## జాతీయ జెండా ఆవిష్కరించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లాకార్యదర్శి చెరకుపల్లి భరత్ సింహా రెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 కుత్బుల్లాపూర్: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో కార్పొరేటర్ కార్యాలయం వద్ద బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లాకార్యదర్శి చెరకుపల్లి భరత్ సింహా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించిరు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజం కబంధ హస్తాల నుండి తెలంగాణ విముక్తి పొందిన రోజు సెప్టెంబర్ 17 అని దీనిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం దారుణమని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి 132వ డివిజన్ అధ్యక్షులు పులి బలరాం, లక్ష్మణ్ చారి ప్రతాప్ శ్రీకాంత్ రెడ్డి నందు, వినోద్, కృష్ణ, సాయి, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం కమిటీ రద్దు, అడహాక్ కమిటీ ఏర్పాటు



### తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు శేఖర్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ : నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ప్రకటించారు. నాగర్ కర్నూల్ పట్టణంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా కమిటీని రద్దు చేస్తూ తీర్మానం చేశారు. తదనంతరం నూతన జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించే వరకు అడహాక్ కమిటీ ఏర్పాటు చేశారు. వచ్చే అక్టోబర్ 9వ తేదీన జిల్లా ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమావేశం తీర్మానం చేసింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర ముఖ్య సలహాదారలు ఆర్.బి. ఆంజనేయులు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సగర, రాష్ట్ర మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి సగర, నాగర్ కర్నూల్ టౌన్ సంఘం అధ్యక్షులు బాలయ్య సగర తదితరులు పాల్గొన్నారు. అడహాక్ కమిటీ కన్వీనర్ గా ఆవుల భాస్కర్ బాబు సగర, కో-కన్వీనర్లుగా మొల్ల బాబు సగర, కళ్లె దామోదర్ సగర, తిరుపతయ్య సగర, సుధాకర్ సగర, ప్రసాద్ సగర, బాష సగర, లక్ష్మణ్ సగర, రాజేష్ సగర లు నియమితులయ్యారు.

## స్వతంత్ర భారత విలీనంలో స్వరాష్టంగా విరబూస్తున్న తెలంగాణ : మొగుళ్లపల్లి తహసిల్దార్ పి సుమన్



మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : స్వతంత్ర భారత విలీనంలో స్వరాష్ట్రంగ విరబూస్తున్న తెలంగాణ అని మొగుళ్ళపల్లి తహసిల్దార్ పి సుమన్ అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యత వద్రోత్సవాలను పురస్కరించుకొని మొగుళ్లపల్లి రెవెన్యూ కార్యాలయంలో శనివారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తహసిల్దార్ పి సుమన్ మాట్లాడుతూ.. రజాకారుల పాలన నుండి విముక్తి పొంది..స్వేచ్ఛ, స్వతంత్ర భారతదేశంలో విలీనమైన తెలంగాణ ప్రాంతం ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసిందని..పోరాట యోధులను స్మరించుకుంటూ.. ప్రజలు సుఖశాంతులతో తెలంగాణను సుభిక్షం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 రాచరిక పాలన నుండి ప్రజాస్వామ్యం వైపు అడుగులు వేసిన రోజు అని, సువిశాల భారతంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు అని, తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సమగ్ర అభివృద్ధిలో సమైక్యతలో అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని..భిన్న భాషలు సంస్కృతులు, మతాలు, కులాలు కలిసిన అరుదైన పూలదండ మన తెలంగాణ రాష్ట్రం అని కొనియాడారు. జాతి విచ్ఛిన్నం కాదని..జాతి సమైక్యతను ప్రతి ఒక్కరు కోరుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఊరటనిస్తున్నాయి: కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్,వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకులు రామచంద్రం ఆధ్వర్యంలో 50 కుటుంబాలు శనివారం మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కెసిఆర్ తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు పేద మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కలిగిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కప్పల శీను గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, గుడ్డేటి నరసింహ, పాక రాము, దోనూరి జనార్ధన్ రెడ్డి, నరసింహ, సుర్కంటి అనుప్ రెడ్డి, లక్ష్మణ్, కొండా విజయ్, లింగస్వామి, తుమ్మల సాయి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి

## జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్



సూర్యాపేట, సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి : నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలు మరువలేనివని జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ కొనియాడారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో సెప్టెంబర్ 17నీ పురస్కరించుకొని అమరవీరులను స్మరిస్తూ మౌనం పాటించిన అనంతరం ఆయన మాట్లాడారు. నిజాం ఆకృత్యాలకు వ్యతిరేకంగా నాడు కమ్యూనిస్టులు, ప్రజలు ఎంతోమంది కాశీం రజ్వి సైన్యానికి వ్యతిరేకంగా ధైర్య సాహసాలతో పోరాటం చేషా రని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో బైరాన్ పల్లి, బాలె%శీ%ల, గుండ్రంపల్లి ప్రాంతాలలో రజాకారులతో జరిగిన వీరోచిత పోరాటాలు చరిత్రలో ఎంతో గుర్తింపు పొందాయని చెప్పారు. భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా భూమి ,భుక్తి, విముక్తి కోసం జరిగిన సాయిధరైతంగా పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని చెప్పుకొచ్చారు.



## చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రం లో గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట కు ఎంపీపీ గుత్తా ఉమాదేవి, జెడ్పిటిసి వీరమల్ల భానుమతి, స్థానిక సర్పంచ్ సీకిల మెట్ల శ్రీహరి లు శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, డైరెక్టర్ ఉప్పల కృష్ణ,బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ బద్దుల మురళీ కృష్ణ యాదవ్, శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘము అధ్యక్షులు ఉప్పల అంజనేయులు, అధ్యక్షులు ఉప్పల వెంకటేష్, శ్రీ శ్రీ శ్రీ చెల్మ ముత్యాలమ్మ అమ్మ వారి దేవాలయం కమిటీ అధ్యక్షులు ఉప్పల లింగస్వామి,రజక సంఘము నాయకులు ఉప్పల శ్రీను,రాచకొండ గిరి అన్ని రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి దాతృత్వం చాటి లక్ష సాయం అందించిన రాజ్ గోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలంలోని కొర్ర తండా గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన కొర్ర రాజు కుటుంబానికి సహాయన్నీ తాజా మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా వారి ముగ్గురు పిల్లల చదువు బాధ్యతను పూర్తిగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జక్కలి విక్రమ్ యాదవ్, కరంటోతు శీను నాయక్, బిక్షపతి నాయక్, జక్కలి రాజు యాదవ్,శేఖర్, శంకర్ నాయక్,సురేందర్ , నాను ,లాలు, శీను,శంకర్, కిషన్,మేకల రమేష్,నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు.



# బహుజన రాజ్యాధికార యాత్రకు సర్వం సిద్ధం



## బీఎస్పీ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రెండో విడత రాజ్యాధికార యాత్రకు క్షేత్రస్థాయిలో అంత సిద్ధమని బీఎస్పీ పార్టీ ప్రధాన కార్యదర్శి కందికుంటి విజయ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో కొత్తగా పార్టీలో చేరిన బీసీ నేతలు ఆందోజు శంకరాచారి, జనగాం ఉపసర్పంచ్ వంగూరి శ్రీశైలం యాదవ్ లను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా ఆందోజు శంకరాచారి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు పార్టీలో భారీగా చేరి రాజాధికారాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, నల్లగొండ ఇన్చార్జిలు కొండమడుగు రాజు,ఊదరి సైదులు, నియోజకవర్గ ఇన్చార్జిలు ఏర్పుల అర్జున్, పల్లె లింగస్వామి, ఎర్రోళ్ల వెంకటేశం, దాసరి హనుమయ్య తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే..

## సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న మన్నె బక్కారెడ్డి స్తూపం వద్ద సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి అధ్యక్షతన ఘనంగా వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి, చౌటుప్పల మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహా, జిల్లా కమిటీ సభ్యులు గుంటొజు శ్రీనివాస్ చారి, ఎండి పాషా,సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు, తుమ్మల నర్సిరెడ్డి, ఎంపీటీసీ దోడ



వినోద్ రెడ్డి,చింతకాయల నరసింహ, ఉప్పలపల్లి బాలక్రిష్ణ,బత్తుల దాసు,గుండు జంగయ్య, ఆదిమూలం నందీశ్వర్, బోయ యాదయ్య,ఈదయ్య,పిట్ట చంద్రయ్య,సుర్వి కృష్ణ,సుర్వి కిరణ్,వస్తువుల పద్మ, తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి గిరిజన సమ్మేళనం సభకు తరలి వెళ్లిన గిరిజన ఎంపీటీసీలు సర్పంచులు

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : హైదరాబాదులోని ఎన్టీఆర్ రాష్ట్ర ప్రభుత్వం శనివారం నిర్వహించిన ఆదివాసి గిరిజన సమ్మేళనం సభకు మండలం నుండి గిరిజన ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, సమ భావన సంఘాల సభ్యులు,గిరిజన ఉద్యోగులు ఐదు బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ బస్సులను ఎంపీపీ గుత్తా ఉమాదేవి,జడ్పిటిసి వీరమల్ల భానుమతి లు జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి,ఎంపీఓ నరసింహారావు, ఏపిఎం యాదయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఐకెపి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలమార్చుకోవాలి

సూర్యాపేట సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి : విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలమరుచుకోవాలని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు.శనివారం కోదాడ పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైదిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలంలోని వాయిలపల్లి గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి సహకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా శనివారం విశ్వకర్మ యజ్ఞం, హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వల్లపొజు గణేష్ చారి, గౌరవ అధ్యక్షులు: కాసొజు యాదగిరి చారి, గ్రామ అధ్యక్షులు: గుంటోజు రాజు చారి,వల్లపొజు విష్ణు చారి, వల్లపొజు యాదగిరి చారి , తరుణోజు రాఘవా చారి, గుంటోజు వెంకటా చారి, కుమారా స్వామి , వెంకటా చారి ,బ్రహ్మ చారి, వెంకటాచారి ,శివరాజ్ చారి, అశోక్ చారి, వంశీ చారి , ఎల్లా చారి, హనుమంతా చారి తదితరులు పాల్గొన్నారు.



## దాతృత్వం చాటిన సుర్వి నరసింహ గౌడ్

చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల్ పురపాలక పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో మరణించిన దొనకొండ పోషమ్మ కుటుంబానికి శనివారం మాజీ గ్రామ సర్పంచ్ సుర్వి నరసింహ గౌడ్ 100 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ, గ్రామ పెద్దలు దొనకొండ పాపయ్య, సుక్క నరసింహ, దొనకొండ పెంటయ్య, దొనకొండ కృష్ణ, దొనకొండ నరసింహ, దొనకొండ కిషన్, దొనకొండ జనార్ధన్ దొనకొండ గోవర్ధన్, దొనకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## దాతృత్వం చాటిన సాయి యాదాద్రి సేవా సంస్థ సభ్యులు

చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో గల తంగడపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు పోలోజు బ్రహ్మాచారి కి, సంస్థాన్ నారాయణపురం మండలం, పుట్టపాక గ్రామానికి చెందిన చెరుపల్లి వెంకటేష్ కు, బొల్లెపల్లి గ్రామానికి చెందిన పాండవుల బాలయ్య కుమారుడు కు, సాయి యాదాద్రి సేవా సంస్థ అధ్యక్షులు డి అశోక్ వారి సభ్యుల సహకారంతో నిత్యవసర సరుకులను శనివారం చౌటుప్పల్ సబ్ ఇన్స్పెక్టర్లు ప్రభాకర్, పాండు ల చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులని ఆధారపడకుండా ధైర్యంగా జీవితాన్ని ముందుకు సాగించాలని అన్నారు. భవిష్యత్తులో వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఆ కుటుంబఫ సభ్యులు ఉంటాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి జే వై శెట్టి, ట్రెజరర్ మహేష్, సభ్యులు మంచి కంటి రమేష్ గుప్త, సిలివేరు శ్రీనివాస్, సుర్కంటి బాల్ రెడ్డి, పెద్దగోని మైసయ్య, రాచకొండ శ్రీనివాస చారి, మాధవాచారి, గణేష్, సిలివేరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ నుంచి అయోధ్య వరకు మహా పాదయాత్రకు ఉత్తరప్రదేశ్ లో స్వాగతం పలికిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ ఉపాధ్యక్షులు సునీల్ చౌహాన్

యాదాద్రి వార్త మిర్రర్ : హైదరాబాద్ నుండి అయోధ్య వరకు మహా పాదయాత్ర ఉత్తరప్రదేశ్ కు చేరుకుంది. మర్క సురేష్ సాగర్ కి స్వాగతం పలికిన ఉత్తర ప్రదేశ్ నాయకులు జాతీయ ఉపాధ్యక్షులు హరీష్ చౌహన్. ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ ఉపాధ్యక్షులు సునీల్ చౌహాన్. మీర్జాపూర్ డాక్టర్ వినోద్ చౌహన్ ప్రొఫెసర్ శివరాం సింగ్ మార్క సురేష్ కు ఘన స్వాగతం పలికారు. సగర సంగం ఐక్యత కోసం. సంఘం సంఘటితం కోసం. వేల కిలోమీటర్ల మహా పాదయాత్ర నిర్ణయం సాహసోపేతమైన నిర్ణయం అని అన్నారు నీ యాత్ర విజయవంతం అయ్యేవరకు ఉత్తరప్రదేశ్ లో మీకు అండగా ఉంటామని అన్నారు



## చాకలి ఐలమ్మ విగ్రహానికి లక్ష రూపాయలు విరాళం అందించిన రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్నా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు కోసం తాజా మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శనివారం బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి ద్వారా రజక సంఘం అధ్యక్షుడు ఉప్పల వెంకటేష్ కి లక్ష రూపాయల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు వెంకటేష్.రజక సంఘ సభ్యులు. మాజీ శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, రాచకొండ గిరి, గునిగంటి రాజు, ఉప్పల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కెసిఆర్‌కు పాలాభిషేకం

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నూతనంగా ఏర్పాటు కాబోయే సెక్రటేరియట్ కు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు అభినందనలు తెలుపుతూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేయబోయే పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కోరారు. సర్పంచ్ కట్టెల బిక్షపతి, ఎంపీటీసీ ఈసం యాదయ్య, వార్డ్ మెంబర్ కొలను సాయి ప్రతాప్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల జంగయ్య, కార్యదర్శి కట్టెల మల్లేష్, నలపరాజు నరసింహ, రైతు సంఘం అధ్యక్షులు పందుల శంకరయ్య, దేవాలయ చైర్మన్ వీరమల్లలింగయ్య, దొంతుల దేవేందర్,వెనుముల జగన్ రెడ్డి, ఉడుగు పెంటయ్య, సికీలా మెట్ల గణేష్ పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038